అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 10 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

జగనన్న పాలవెల్లువ కింద ప్రతిష్టాత్మకంగా పాల సేకరణ

పాల ఉత్పత్తిదారులకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్

అధికారులతో మాట్లడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద పాల సేకరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి సంబందిత అదికారులను ఆదేశించారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని బోడిగాని దొడ్డి వద్దనున్న జగనన్న పాలవెల్లువ, మహిళాడైరీ సహకార సంఘాలను జిల్లాకలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్,జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియాదేవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లడుతూ గ్రామాల్లో అవగా హన కార్యక్రమాలు చేస్తున్నారా అనేది పరిశీలించారు.ఈ డైరీపరిదిలోని ఏఎంసీయూలను తని ఖిచేయాలని అక్కడ సిబ్బందికి పాల సేకరణ పై శిక్షణ ఇవ్వాలన్నారు.గ్రామాల వారిగా పాల ఉత్పత్తిదారులకు రీఓరింటేషన్ ఇవ్వాలని పాలు పోయడం ద్వారా వచ్చేలాభాల వివరాలు తెలపాలన్నారు.ఈ విషయమై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.నిర్దేశించిన సమయం లోగా ఎలాంటి పనుల పెండింగ్ ఉంచకుండా పూర్తిచేయాలన్నారు.ఈ సందర్భంగ గ్రామాల్లో పాల సేకరణకు అనుకూలంగా ఉందా లేదా పాలు పట్టే కేంద్రలు ఏర్పాటు చేశారా లేదా సెక్రటరీ గుర్తింపు ఎక్విప్మెంట్ ఏర్పాటు గ్రామాల్లో అవగా హన కార్యక్రమాలు జరుగుతున్నాయా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆర్డీవో వెంకటేష్, పశు సంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం,డిసిఓ ప్రభాకర్‌రెడ్డి ,ఏపీ ఎస్పీడీసీఎల్ఎస్ ఈ.సురేంద్ర,డైరీ మేనేజర్ నారాయణ మ్మ,కొర్రపాడు ఉప సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి,వివిదశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:

త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకొని అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఎన్నికల రిటర్నింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్‌డిఓలు వంశీకృష్ణ, భాగ్యరేఖ, వెంకటశివరామిరెడ్డి, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొరపాటు జరిగిన తరువాత సరిదిద్దుకోవడం కంటే ఆ పొరపాట్లు జరగకుండా చూడడమే ఎన్నికల విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా తెలిపారు. అందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈవిఎంల సీలింగ్ నుండి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకొని క్రింది స్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. పోలింగ్ ప్రక్రియలను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలని, న్యూస్ పేపర్లో వచ్చిన వాటికి సంబంధించి పూర్తి వివరాలను సంబంధిత ఎఇఆర్ఓల నుండి తెప్పించుకోవాలని, రాజకీయ పార్టీ నాయకులు అందించే ఫిర్యాదులను ఎలక్షన్ సెల్ డిప్యూటీ కలెక్టర్ తీసుకొని పరిశీలించాలన్నారు. ఈఆర్ఓలు వారికి సంబంధించిన రూట్లను ఒక్కసారి పరిశీలించుకోవాలని, ఎఇఆర్ఓలు ప్రతి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. జిల్లాలోని ఎంఇఓలతో సమావేశం ఏర్పాటు చేసి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏమైనా పనులు పెండింగ్‌లో ఉంటే దానికి సంబంధించి విధులు మంజూరు చేసి ఫిబ్రవరి 21 కల్లా పనులు పూర్తి చేసి రిపోర్టు పంపించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. అనంతరం డిఆర్ఓ పోలింగ్ విధులు, ఈవిఎంల పనితీరు, వినియోగం, వివిపాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్‌లలో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూబటన్ ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ద్వారా వివరించారు. పోలింగ్ మెటిరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవిఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్, మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా పుట్టపర్తి టీడీపీ రాజకీయం

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి మండల నాయకులు

- తెరపైకి ఇద్దరు కొత్త అభ్యర్థులు
- స్థానికేతరులకు టికెట్ ప్రచారంపై మండి పడిన తెలుగు తమ్ముళ్లు
- పల్లెకే టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ కమిటీలు ఏకగ్రీవ తీర్మానాలు

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర మాజీ ప్రభుత్వ మాజీ ప్రభుత్వ విప్, మాజీ మంత్ర పల్లె రఘునాథరెడ్డి వచ్చే ఎన్నికల్లో కూడా పుట్టపర్తి స్థానం నుంచి బరిలో దిగాలని టిడిపి టికెట్ ఆశిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిన గెలిచినా నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కొండంత అండగా నిలబడుతూ వచ్చారు. 2019 ఎన్నికల్లో ఓడినప్పటికీ నియోజకవర్గ ప్రజల కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటూ వచ్చారు. ఈ ధీమాతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తనకే టికెట్ ఇస్తాడని, మంచి మెజార్టీతో గెలవాలని పల్లె రఘునాథరెడ్డి పట్టుదలతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు చేస్తూ కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్తున్నారు. సామాజిక సమీకరణలో భాగంగా పుట్టపర్తి సీట్‌ను బిసిలకు ఇచ్చే అవకాశం ఉందని, అందులోభాగంగా వడ్డే సామాజిక వర్గంకు చెందిన నేతల కోసం టిడిపి అధిష్టానం వర్గం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన ఒక డిఎస్పీ, కర్నూలు, ప్రాంతానికి చెందిన రిటైర్డ్ జైలర్ పుట్టపర్తి టిడిపి టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వీరు టిడిపి పార్టీ ముఖ్యులతో కలిసినప్పుడు ఎన్నికల్లో ఇన్ని కోట్లు ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుందని, అందుకు సిద్ధమేనా అని అడిగినప్పుడు అంతడబ్బులు పెట్టుకోలేవని చెప్పినట్లు తెలియ వచ్చింది. డబ్బులు ఎక్కువ పెట్టుకునేందుకు ఆ కొత్త అభ్యర్థులు ముందుకు రానందున టిడిపి ముఖ్యులు పున ఆలోచనలో పడినట్లు, పల్లె అభ్యర్థిత్వాన్ని కూడా ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. పుట్టపర్తి ప్రాంత టిడిపి నేతగా గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు ఆర్థికంగా వనరులు పుష్కలంగా ఉన్న పల్లె రఘునాథరెడ్డి పేరును పార్టీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె రఘునాథరెడ్డికి టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని టిడిపి నాయకులు, కార్యకర్తలు మండలాల వారిగా గురువారం సమావేశాలు ఏర్పాటు చేసుకుని తీర్మాణాలు చేయడం చర్చనీయాంశం అయింది. ఏపిలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పుట్టపర్తిలో పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే కావాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గురువారం నియోజకవర్గంలోని పుట్టపర్తి మున్సిపాలిటీతోపాటు ఆరు మండలాల్లో నిర్వహించిన టిడిపి సర్వసభ్య సమావేశంలో తెలుగుదేశం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలీని పుట్టపర్తి అభివృద్ధి కోసం పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షిస్తూ వారికి మద్దతుగా అన్ని మండల కేంద్రాలతో పాటు అన్ని పంచాయితీలోని దేవాలయాల్లో టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆయా మండల కమిటీ మండల కన్వీనర్లు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా నల్లమాడ, ఆ తర్వాత కొత్తగాఏర్పడిన పుట్టపర్తినియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలబడి తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తెచ్చారు. ప్రజలే దేవుళ్లు పార్టీ దేవాలయంగా భావించి పని చేసే పల్లె రఘునాథరెడ్డి లాంటి వ్యక్తికి పుట్టపర్తి టికెట్ ఇవ్వాలని టిడిపి అధిష్టానాన్ని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి సంబంధం లేని స్థానికేతర్లకు టికెట్ కేటాయిస్తే టిడిపి ఓటమి చవిచూడటం ఖాయమని అన్నారు. ప్రజలు, టిడిపి కార్యకర్తల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం, ప్రజల కోసం పని చేసిన పల్లెకే తిరిగి టికెట్ ఇస్తే ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ఈ రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీకు విన్నవించుకుంటామని మండల కన్వీనర్లు రామకృష్ణ, ఒలిపి శ్రీనివాసులు, జయచంద్ర, విజయ్‌కుమార్, మల్‌రెడ్డి మైలే శివశంకర్ గోపాల్‌రెడ్డి విన్నవించుకున్నారు. పార్టీ కోసం 25 ఏళ్లుగా పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సేవ చేస్తున్న పల్లె రఘునాథరెడ్డిని కాదని స్థానికేతరులకు టికెట్ ఇ వ్వవద్దని కోరారు. నియోజకవర్గంలో వైసీపీని ఓడించే ఏకైక నాయకుడు పల్లె రఘునాథరెడ్డి అని టిడిపి విజయంతో చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని వారు పేర్కొన్నారు.

యాడికిలో తల్లీ కూతుళ్ల దారుణ హత్య..!

- భర్తపైనే బంధువుల అనుమానం..! - 24 గంటల తరువాత వెలుగులోకి..!

భార్య చంద్రావతి, పెద్ద కూతురుతో రామకృష్ణ

విగతజీవిగా మారిన చంద్రావతి(20), ఊపిరి ఆగిపోయిన 9 నెలల చిన్నారి చంద్రిక

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరీ కాలనీలో తల్లీ, కూతుళ్ల దారుణ హత్యకు గురైన సంఘటన ఒకరోజు ఆలస్యంగా శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు, బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడుకు చెందిన రామకృష్ణతో యాడికిలోని చిన్నవేపమాను వీధికి చెందిన చంద్రావతికి 2018లో వారి కుటుంబ పెద్దలు వివాహం చేశారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మగ్గం నేస్తూ జీవనం చేస్తున్న వీరి కుటుంబం ఏడాది కిందట యాడికిలోని చౌడేశ్వరీ కాలనీకి వచ్చి స్థిరపడింది. చంద్రావతి పుట్టిళ్లు యాడికే కావడం, రామకృష్ణ సోదరి కూడా యాడికిలోనే స్థిరపడటంతో బంధువుల మధ్యనే జీవనం చేస్తూ ఉండేవారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం రామకృష్ణ తన బావమరిదికి చరవాణి ద్వారా "తన భార్య చంద్రావతిని, కూతురు చంద్రికను ఆసుపత్రికి తీసుకొని పోతున్నట్లు, పాఠశాలలో ఉన్న పెద్ద కూతురును వారి ఇంటికి తీసుకొని పొమ్మని" సమాచారమిచ్చాడు.. దీంతో 4 ఏళ్ల పెద్ద కూతురును వారి ఇంటికి పిలుచుకొని పోయారు. తన భార్యతో గొడవపడి వచ్చానని, ఈ రాత్రికి ఇక్కడే పడుకుంటానని తన సోదరి ఇంటిలో గురువారం రాత్రి పడుకొని శుక్రవారం తెల్లవారుజామున లేచి రామకృష్ణ కనిపించకుండా పోయాడు. శుక్రవారం మధ్యాహ్నం వరకు రామకృష్ణ చరవాణి పనిచేయకపోవడం, ఇంటి తలుపులు తెరవకపోవడంతో రామకృష్ణ బంధువులు యాడికి పోలీసు స్టేషన్‌లో మౌఖిక ఫిర్యాదు చేశారు. కనిపించకుండా పోయిన రామకృష్ణ చరవాణికి సంబంధించిన పెట్టె తీసుకొని వస్తే ఐఈఎంఐ ద్వారా 'టవర్ లొకేషన్' పెడతామని పోలీసులు తెలపడంతో దాని కోసం బంధువులు ఇంటి తలుపులు బలవంతంగా తీశారు. దీంతో విగతజీవిగా మారిన చంద్రావతి, బియ్యం సంచి మృతదేహంపైన ఉంచిన 9 నెలల చిన్నారి చంద్రిక వారికి కనిపించారు. బంధువులతో సమాచారం అందుకున్న సీఐ నాగార్జునరెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తల్లి, కూతుళ్లిద్దరినీ దిండుతో నులిమి ఊపిరి ఆపేయడంతో మరణించినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలింపజేశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. 24 గంటలు ఆలస్యంగా వెలుగుచూసిన ఈ దారుణాన్ని తలచుకొని యాడికి పట్టణం కలవరపాటుకు గురైంది.

దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపిని గద్దె దింపాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైకరి మార్చుకోవాలని సిపిఐ అనుబంధం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాలు చేపట్టిన కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో కార్మిక, రైతు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంద్లప్రభాకర్‌రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యేసురత్నం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిలు మల్లికార్జున, చంద్రశేఖర్‌రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి జానకీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల, రైతు సమస్యలు పరిష్కరించడంతో కార్మిక రైతు సంఘాలు కలిసి దేశ వ్యాప్తంగా అనేక ఆందోళనలు నిర్వహించాయని ఆయన ఏ ఒక్కటి పరిష్కరించలేదని విమర్శించారు. కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలని లెక్కలు చెబుతున్నాయని, కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కనీసం వేతనాన్ని 24వేలు చేసిందని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. దేశ వ్యాప్తంగా రైతాంగం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కారోపప్రేటర్లకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌స, సహా విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను వెంటనే పర్మినెంట్ చేయాలని రైతుకు అన్యాయం చేస్తున్న నల్లచట్టాలను పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. నూతన విద్యా విధానంలో అనేక లొసుగులు ఉ న్నాయని వెంటనే వాటిని రద్దు చేయాలన్నారు. రైతులకు రుణమాఫీ చేసి కేరళ తరహాలో ఉపశమన చట్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్పయాదవ్, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, నాయకులు గోవింద్, శ్రీనివాసులు, రాజు, నాగవేణి, శివకృష్ణ, వెంకటేష్, అక్బర్, నారాయణ, నాగరాజు, నాగేంద్రబాబు, వెంకటనారాయణ, నాగరాజు, తిరుమలేసు తదితరులు పాల్గొనా ్నరు.

డిపాజిట్ల కోసమే ప్రతిపక్షాలు పొత్తులకు ప్రయత్నాలు

- ఎన్నిపార్టీలు కలిసి వచ్చినా వైసీపీ ఒంటరిగానే వెళ్తుంది - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేస్తే డిపాజిట్లు రావన్న భయంతోనే ప్రతిపక్షాలు పొత్తుల కోసం తహతహలాడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. నగరంలోని 48వ డివిజన్ పరిధిలోని సోమనాథ్ నగర్‌లో స్థానిక కార్పోరేటర్ శ్రీనివాసులుతో కలిసి ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి 56 నెలల వైసీపీ పాలనలో జరిగిన అభివవృద్ధి, సంక్షమ్రాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాన్ని ఆ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎ న్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికి వ మా త్ర ం ఎ్త ం దక్కుతుందన్నారు. అంతేకాకుండా పార్టీలు, కులాలు,మతాలు చూడకుండా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహణ్‌రెడ్డి మాత్రమే అన్నారు. సంక్షేమ పథకాలతో అభివృద్ధితో ప్రజలంతా వైసీపీని మరోమారు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో తమకు భవిష్యత్తు లేదన్న భయంతో ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయన్నారు. టిడిపి, జనసేనలకు ఇవే చివరి ఎన్నికలని బిజెపి మద్దతు కోసం తహతహలాడుతున్నాయని విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబు ప్రజా క్షేత్రంలో వైసీపీని ఎదుర్కొనే ధైర్యం చేయలేకపోతున్నారన్నారు. అందుకే ఢిల్లీకి వెళ్లి పొత్తుల కోసం వెంపర్లాడుతున్నారన్నారు. ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబునాయుడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే తన పార్టీ ప్రయోజనాల కోసం పార్టీతోనైనా కలిసేందుకు చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ఎన్ని పార్టీలు క లిసి వచ్చినా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌సిపి సింగిల్‌గానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా వైసీపీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని, మరోమారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సైతం ముఖ్యమంత్రి సహకారంతో 56 నెలల పాలనలో రోడ్లు, డ్రైనేజీలతోపాటు మౌలిక వసతుల కల్పనకు అత్యధికప్రాధాన్యత ఇచ్చామన్నారు. నేడు నగరంలో ఏ ప్రాంతానికి వెళ్లినా వైసీపీలో జరిగిన అభివృద్ధి కనిపిస్తోందని, ప్రజలు కూడా తమ సమస్యలను పరిష్కరించాలని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 14 స్థానాలు, 2 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న ఆదరణ

- అమ్మవారికి పూజలు చేసిన మాజీ మంత్రి

పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ ,అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రికాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు ప్రజా దరణ పెరుగుతోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఆయతపల్లి గ్రామం నుండి 25కుటుంబాలు, పట్టణంలో ని 20వ వార్డులో కామయ్య తోటకు చెందిన 40కుటుంబాల వారికి టిడిపి కండువాలతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా కామయ్యతోటలో ఉన్న కొట్టగుడ్డమా ్మ అమ్మదేవికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సాగుతున్న అరాచకాలను తట్టుకోలేని చాలా మంది టిడిపిలోకి వలస వస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో అర్హు లైన లబ్దిదారులకు ఫించన్లు రావడం లేదని, పలుమార్లు మహిళలు కాలవతో మొరపెట్టుకున్నారు. ఇన్స్ ట్ సబ్సీడి కూడా తమకు రావడం లేదని రైతు లు ఆవేదన చెందారన్నారు. టిడిపి హయాంలో ఇన్స్టట్ సబ్సీడి, పంట రుణాలు సక్రమంగా అందేవని ఆయన గుర్తు చేశారు. వాల్మీకి సామా జిక వర్గానికి చెందిన 40కుటుంబాలు పార్టీలోకి చేరడం సంతోషదాయకమని ఆయన అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవడానికి అలాగే రాయదుర్గంలలో తనని ఎమ్మెల్యేగా గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఉన్నా రని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ జడ్పిటిసి విజయ్‌కుమార్, 20వ వార్డు ఇన్‌చార్జ్ పైతోట మధు, పైతోట రామాంజి, బిసిసెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కడ్డిపుడి మహబూ బ్‌బాషా, వేణు, వై.వెంకటేశులు, బేకరి తిప్పేస్వామి, ఎస్సీసెల్ మల్లి, యువత వాల్మీకి అశోక్, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందిచేందుకే లోకేష్ శంఖారావం

- టిడిపి రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి - ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు - ఉన్నం వరలక్ష్మి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్దిలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, ఉన్నం మారుతి చౌదరి భార్య వరలక్ష్మి, చీరలు పంచుతూ టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం జగన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందించేందుకు లోకేష్‌బాబు శంఖారావం ఇచ్చాపురంలో ఈ నెల 11 నుంచి శంకారావం పేరిట లోకేష్‌బాబు ఎన్నికల ప్రచారం ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభం కానున్న నారాలోకేష్ శంఖారావం ప్రజలు, పార్టీ శ్రేణుల్లో చైతన్యం నింపడమే శంఖారావం లక్ష్యం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. అనంతరం తెలుగుదేశ ంప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3వేలు ప్రతి సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ ఐదు సంవత్సరాల్లో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు సంకల్ప ం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఒంటిమిద్ది తిమ్మారెడ్డి, మాజీ పట్టణప్రధానకార్యదర్శి ఒంటిమిద్ది తలారిసత్తి, వెంకట్‌రెడ్డి, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ జన్మభూమి కమిటీ సభ్యులు చంద్ర, సాఫ్ట్‌వేర్ నాగరాజు, ఆనంద్ గారి సత్తి, అరుణ్ అయ్యప్ప, హెచ్.వన్నూరుస్వామి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆయన సేవలు చిరస్మరణీయం.. ఆదర్శనీయం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గతంలో కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పని చేసి ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ పాఠశాల నెంబర్ 2లో పని చేస్తున్న ఈశ్వర్‌రెడ్డి తండ్రి రిటైర్డ్ టీచర్ ఎర్రప్ప కాలధర్మం చెందారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి కలగాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

ప్రతి విధ్యార్థికి అల్బెండజల్ మాత్రలు వేయండి డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 09 ప్రభాతవార్త,

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని బాలయోగి గురుకులంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రిన్సిఫాల్ సత్యావతమ్మ అధ్యక్షతన డాక్టర్ రాజేష్‌కుమార్,ఏఓ నందకిషోర్ విధ్యార్థినులకు నులిపురుగుల నివారణకు అల్బెండజల్ మాత్రలు విద్యార్థులకు వేశారు.అనంతరం ప్రతి విధ్యార్థులకు అల్బెండజల్ మాత్రలు అందిస్తామని అన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం పిబ్రవరి 09 ప్రభాతవార్త,

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంపిడీఓ

మండలంలోని ముప్పలకుంట, బొమ్మగానిపల్లి, కన్నేపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పోలింగ్ సెక్టార్ అఫీసర్ ఎంపిడీఓ దాసానాయక్, పిఆర్‌జేయి విజయక్రిష్ణ,సీనియర్ అసిస్టేంట్ అచ్యుత్‌నందతో కలిసి పోలింగ్ కేంద్రాలనుపరిశీలించారు.పోలింగ కేంద్రాలలో వసతులను పరిశీలించిన అనంతరం రాయలప్పదొడ్డి పాఠశాలలో విధ్యార్థులకు అందిస్తున్న మధ్యహ్న భోజనంను పరిశీలించారు.అనంతరం కన్నేపల్లి పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అలె ్బండజోల్ ఆరోగ్యసిబ్బందితో కలిసి విధ్యార్థులకు పంపిణీచేశారు.

వేపులపర్తిలో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం చేసిన ఉన్నం వరలక్ష్మి

-అడపడుచులకు పసుపుకుంకుమ చీరలు పంపిణి

బ్రహ్మసముద్రం పిబ్రవరి 09 ప్రభాతవార్త,

కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా కార్యకర్తలు

మండలంలోని వేపులపర్తిలో మాజి యంయల్ఎ ఉన్నం మనుమంతరాయ చౌదరి అధ్వర్యంలో యువనేత ఉన్నం మారుతీచౌదరి భార్య ఉన్నం వరలక్ష్మి అధ్వర్యంలో వేపుల పర్తి గ్రామంలో సూపర్‌సిక్స్ పథకాల ప్రచారం, అడప దుచులకు పసుపు కుంకుమ చీరల పంపిణీ కార్యక్రమం కు వచ్చిన ఉన్నం కుటుంభంకు వేపుల పర్తి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో శ్రీ లక్ష్మీరంగనాథస్వామి వారి ఆశీస్సులు అందుకుని స్వామివారిని దర్శించుకొన్న అనంతరం గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళి ప్రజల ఇంటివద్దకు వెళ్ళి బాబు ష్యూరిటీ బవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు జరిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి అడపడుచులకు పసుపుకుంకుమ చీరలు పంపిణీచేసి 2024లో తెదేపాను అశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో చెలిమేపల్లి విరుపాక్షీరెడ్డి,సుబాన్,దండు సత్యనారాయణ, తిమ్మప్పచౌదరి,హనుమంతప్ప,ముప్పలకుంట చిత్తప్ప,నాగిరెడ్డిపల్లి వెంకటేశులు,లింగన్న,చంద్ర,భీరేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఉన్నం వరలక్ష్మి

బాలకృష్ణకు ఓటమి భయం పట్టుకుంది

- పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి పురానికి ఏమి చేశావ్

- వైసిపి నాయకులు ఫైర్

హిందూపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మీడియాతో వైసిపి నాయకులు

హిందూపురంలో ఈసారి వైసిపి గెలిచేలా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనలు చేస్తుండడంతో ఎమ్మెల్యే బాలకృష్ణకు ఓటమి భయం పట్టుకుందని వైసిపి నాయకులు ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక వైసిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, జనార్ధన్‌రెడ్డి, మధుమతిరెడ్డి, తదితరులు మాట్లాడారు. వేణురెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు బాలకృష్ణ ఇక్కడికి వచ్చినప్పుడు అధికారపార్టీకి చెందిన కౌన్సిలర్‌ను ప్రలోభ పెట్టి చేర్చుకున్నారని ఆ సందర్భంలో కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నాడని ఎవర్ని అలా ఎప్పుడు చూసుకుంటావని ప్రశ్నించారు. అభివృద్ధి చేశామని చెబుతున్నారని ఎక్కడ ఏమి అభివృద్ధి చేశారు, బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. మా నాయకుడు జగనన్న తండ్రి వైఎస్ఆర్ ఆటోనగర్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారని, హిందూపురానికి తాగునీరు ఇచ్చారని గుర్తు చేశారు. మీలాగా మేము కూడా చేర్చుకోవాలనుకుంటే మీ పార్టీలో ఎవరు మిగలరని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఐకమత్యంతో హిందూపురంలో గెలవబోతోందన్నారు. ఇతర నాయకులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలోనే హిందూపురం పరిసర ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు జెడ్‌టిసిలు, ఎంపిపిలు, సర్పంచులు మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో 30 వార్డులు వైసిపి గెలుచుకుందని గుర్తు చేశారు. 40 ఏళ్లుగా హిందూపురంలో టిడిపి గెలుస్తోందంటే దానికి కారణం మా మధ్య విభేదాలే అన్నారు. రానున్న రోజుల్లో హిందూపురం ఓటర్లు బాలయ్యను సాగనంపేందుకు సిద్ధంగా వున్నారన్నారు. దాదాపు 10 ఏళ్లు ఎమ్మెల్యేగా వున్న బాలకృష్ణ కేవలం 34 రోజులు మాత్రమే హిందూపురం వచ్చారని ఇందుకు సంబంధించి తేదీలు కూడా తమ వద్ద వున్నాయని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, ఆర్‌కె ఖలీల్, మహేంద్రరెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, ఆసిఫ్, జయప్ప, నాగరాజు, రామచంద్ర, రోషన్, శ్రీపేటా వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ భగీరథ నవీన్, కాణిపాకం వినాయక ఆలయ డైరెక్టర్ రవీంద్రుడు, బెస్త లక్ష్మినారాయణ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్‌శాఖ ఎఇఇ నారాయణస్వామి తెలిపారు. ఇందులో పట్టణంలోని శాంతినగర్, త్యాగరాజునగర్, గుడ్డం చైతన్యనగర్, సాయినగర్, పోలీసు క్వార్టర్స్, ఆర్టీసి కాలనీలో 11 కెవి విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

హిందూపురం ఎమ్మెల్యేగా బాలకృష్ణ చేసిన అభివృద్ధి శూన్యం

- ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైకాపాపై ఆరోపణలు

- విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ నారాయణస్వామి

లేపాక్షి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

హిందూపురం నియోజకవర్గానికి గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే బాలకృష్ణ చేసింది ఏమిలేదని లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల కన్వీనర్‌తో పాటు జెడ్‌పిటిసి బానాల శ్రీనివాసరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, కాంట్రాక్టర్ నారాయణస్వామి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్, తదితరులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమాల్లో నటిస్తూ చుట్టపుచూపుగా ఏడాదికి రెండు మూడు మార్లు పెళ్లిళ్లు, పేరంటాలకు హాజరయ్యే వారన్నారు. తెలుగుదేశం పాలనలో ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గాన్ని మరో కుప్పంగా మార్చే అవకాశం వుండేదని, ఆనాడు కూడా నియోజకవర్గానికి ఏమి చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గం ప్రజలను మరిచిన వారిలో బాలకృష్ణ మొదటి స్థానంలో వున్నారన్నారు. స్వార్థ రాజకీయాలకు రాజకీయాన్ని వాడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఏ రోజు కూడా గ్రామాలకు వెళ్లి అభివృద్ధి పనులను చూసిన పాపానపోలేదన్నారు. బాలకృష్ణ ఎమ్మెల్యేగా భార్య వసుంధర లేపాక్షి ఆలయం ముందు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందే గాని దానివల్ల అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే బాలకృష్ణకు ఓటమి భయం పట్టుకుందన్నారు. వైసిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తాను ఎక్కడ ఓడిపోతానన్న భయంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఇటీవల ఒకటి రెండుమార్లు నియోజకవర్గానికి రావడం జరిగిందన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజల ముందుకు వస్తున్నట్లు ఆయన విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు నందమూరి బాలకృష్ణకు మరోసారి ఓటు వేస్తే రాష్ట్రం అదోగతి పాలవుతుందన్నారు. కేవలం ఎన్నికల కోసం ఎమ్మెల్యే ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హిందూపురాన్ని పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై వుందన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో వున్నామని పేర్కొంటున్న ఎమ్మెల్యే తెలుగుదేశం పాలనలో ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. సర్పంచు ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో నందమూరి బాలకృష్ణ ఎంతైనా అభివృద్ధి చేసే అవకాశం వుండేది అన్నారు. అయితే ఎమ్మెల్యే అభివృద్ధిని మరిచి సినిమాలకే పరిమితమయ్యారని పేరొ్కన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో ఎమ్మెల్యేకు హిందూపురం నియోజకవర్గం ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సర్పంచు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చలపతి, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, శ్రీరామరెడ్డి, చోళసముద్రం ఉపసర్పంచు చంద్ర, ఇర్ఫాన్, గలిబిపల్లి చలపతి, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త: నేడు(శనివారం) ఉదయం 10గంటలకు ఏపిఐఐసి ఛైర్మెన్, వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వైకాపా సీనియర్ నాయకులు ఎల్.లోకేష్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బొమ్మనహాళ్ ఎంపిడిఓ కార్యాలయంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కావున మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, వైస్ ఎంపిపిలు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రతి గ్రామంలోని డ్వాక్రా మహిళలు, వార్డు మెంబర్లు, మండలంలోని ముఖ్య నాయకులు, అన్ని అనుబంధ విభాగాల సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారతులు, మాజీ మెంబర్లు, విద్యా కమిటి ఛైర్మెన్లు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం

లేపాక్షి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

వ్యవసాయ సహాల మండలి సమావేశంలో పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ మాట్లాడుతూ ఈ క్రాప్, ఈకెవైసి ఈ నెల 15వతేదీలోపు చేసుకోవాలని తెలియచేశారు. కందులు, రాగి కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, పిఎం కిసాన్ 16వ విడత త్వరలోనే రైతులకు అందుతుందని దాని కొరకు ఈకెవైసి మరియు ఎన్‌పిసిఐ చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఉద్యానశాఖ మరియు పట్టుశాఖ అధికారులు వారి శాఖల్లో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, మండల స్థాయి సలహా మండలి సభ్యులు గోపాలప్ప, తిప్పన్న, శంకర్‌రెడ్డి, తిప్పన్న, నాయకులు, రైతులు, వ్యవసాయాధికారి, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం పరబ్రహ్మ స్వరూపం...

ఏపిఐఐసి ఛైర్మెన్, సమన్వయకర్త మెట్టు..

కణేకల్లు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు

పట్టణంలో వెలసిన శ్రీ చిక్కబ్జేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఏపిఐఐసి ఛైర్మెన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి. అనంతరం మాఘ మాసం అమావాస్య సందర్భంగా మారెంపల్లి మారెన్న ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని దగ్గరుండి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, కణేకల్లున్న జడ్పిటిసి డి.పద్మవతి, వైస్ ఎంపిపి నీలావతి, మాజీ ఏపిసిఎస్ అధ్యక్షులు మారెంపల్లి మూరెన్న, కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రగుంట కేశవరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ ఎండ్రకాయల వండ్రప్ప, మారంపల్లి నాగరాజు, కణేకల్లు క్రాస్ ప్రదీప్‌రెడ్డి, మాజీ సొసైటి అధ్యక్షుడు చంద్రమోహన్, సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, రామిరెడ్డి, సాదత్, వేమన్న, వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించండి...

రాయదుర్గం, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

వినతిపత్రం అందిస్తున్న ఊరువాకిలి అనిల్‌కుమార్

రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించాలని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు ఊరువాకిలి అనిల్‌కుమార్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయదలచుకున్నానని, నేను గతంలో అఖిల భారత విద్యార్థిసమైఖ్య(ఏఐఎస్ఎఫ్) రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడిగా, కార్యదర్శిగా, జిల్లా స్థాయిలో పని చేశానన్నారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమాల వైపు ఉన్నాని, నేను డిగ్రీ వరకు చదువుకున్నానన్నారు. 2019 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరనని, అప్పటి నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చినటువంటి అనేక కార్యక్రమాలు రాయదుర్గం నియోజకవర్గంలో చేయడం జరిగిందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థత్వాన్ని స్వీకరించి నాకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి షర్మిలని ఆయన కోరారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం.. పర్యవరణాన్ని కాపాడుదాం

బెలుగుప్ప, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ర్యాలీ చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు

మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాస్ సొసైటీకి చెందిన అధికారులు ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం, పర్యవరణాన్ని కాపాడుదామని ప్లకార్డులతో వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్ సొసైటీ అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో ప్లాస్టిక్ సమస్య తీవ్రస్థాయికి చేరిందని, ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కనపడుతోందన్నారు. ప్లాస్టిక్‌కు కుళ్లిపోయే గుణం లేదు. అందువల్ల మన పరిసరాల్లో శాశ్వతంగా ఉండిపోయే మనుషులకు కాక, పశువులకు, పక్షులకు కూడా తీవ్రమైన హాని కలిగిస్తుంది. గడ్డి కొరతతో ఆకలికి తట్టుకోలేక మనుషులు పడేసిన ప్లాస్టిక్ కవర్లను ఆహారంగా తీసుకుంటున్న మూగ జీవాలు మరణానికి గురవుతున్నాయన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. కావున గ్రామాల్లో ఉండే ప్లాస్టిక్ కవర్లను నిషేదించి, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను వాడకుండా చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ సొసైటీ అధికారులు నరసింహులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం ధ్వంసం చేయడంపై ఫిర్యాదు

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

విలేకరులతో మాట్లాడుతున్న లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి

ప్రముఖ మావోయిస్టు నేత లోచర్ల పెద్దారెడ్డి విగ్రహాన్ని గురువారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంపై ఆయన తనయుడు వైఎస్ఆర్‌సిపి నాయకుడు లోచర్ల విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, రాజకీయంగా తనను ఎదుర్కోలేక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఇలాంటి నీచమైనపనులను ప్రోతహిస్తున్నారని విమర్శించారు. తనతో పాటు పలువురు అసమ్మతి నేతలు శ్రీధర్‌రెడ్డికి టికెట్ ఇవ్వకూడదని, మరొకరికి కేటాయిస్తేనే ఇక్కడ విజయం వరిస్తుందని భావించి తమ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి విన్నవించామని, దీనిని జీర్ణించుకోలేక ఎమ్మెల్యే తన అనుచరులతో తన తండ్రి విగ్రహాన్ని గురువారం రాత్రి ఎత్తుకెళ్ళడం దుర్మార్గమన్నారు. ఆయనచేసిన ప్రజా ఉద్యమాలను గుర్తించిపెద్దారెడ్డి కాలనీగా కొందరు మాజీ మావోయిస్టులు ఒక కాలనీగా ఏర్పాటు చేసుకొని ఇక్కడ విగ్రహం నెలకొల్పారని, రాజకీయంగా తనను ఢీ కొట్టాలే తప్ప ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడడం ఎమ్మెల్యే స్థాయి లాంటి వ్యక్తికి తగదన్నారు. ఈ విధంగా ఎమ్మెల్యే దిగజారుతారని తాను ఊహించలేదని, శ్రీధర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసి ఉంటే తాము కూడా ఆయనకు మద్దతు పలికేవారమన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీధర్ రెడ్డి టికెట్ ఇస్తే గెలవడం కష్టమని, అందుకే పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాము మరొక వ్యక్తికి టికెట్ కేటాయించాలని కోరుతున్నామన్నారు.

శుభ్రత పాటిస్తే నులిపురుగుల నివారణ సులభం...

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలు మింగిస్తున్న ఎంపిడిఓ

వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే పొట్టలో నులిపురుగులను సులువుగా నివారించవచ్చని ఎంపిడిఓ జి.రఘునాథ్ సూచించారు. శుక్రవారం ఆయన వైద్యాధికారి శ్రవణ్‌కుమార్‌తో కలిసి డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాబులే బాలికల పాఠశాలలో విద్యార్థినులకు నులిపురుగుల నివారణ డివార్మింగ్ మాత్రలను మిగంచారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా ఉపాధ్యాయ బృందం తగు జాగ్రత్తలు చేపట్టాలని నులిపురుగుల వల్ల వచ్చే రక్తహీనత తదితర వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణదినోత్సవం పురస్కరించుకొని డి.హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని 29ప్రభుత్వపాఠశాలలో, 2ప్రైవేటు పాఠశాలల్లో, 29 అంగన్వాడీ కేంద్రాలలో 7,946మందికి విద్యార్థులకు గాను 7,702 మందివిద్యార్థులకు నులిపురుగుల నివారణ డివార్మింగ్ మాత్రలు మిగించడం జరిగిందని, మిగిలిన వారికి ఈ నెల 16న డివార్మింగ్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, ఎంపిహెచ్ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు

ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి....ఏడిఏ రవి

అనంతపురం రూరల్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలంలో రబీలో పంటలు వేసిన ప్రతి రైతు ఆ పంటలను తప్పకుండా నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు రవి,ఏఓ సాయి లక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఏఓ కార్యాలయంలో మండల స్థాయి అగ్రీ అడ్వజైరీ బోర్డ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి హజరై మాట్లాడుతూ పంట వేచిన ప్రతి రైతు పొలం సంబందించి సర్వే నెంబరును తప్పనిసరిగా నమోదు మరియు ఈకేవైసీ చేసుకోవాలన్నారు. అదే విధంగా వర్షాధారం కింద కంది పంట వేసిన రైతుల కంది కోనుగోలుకు ప్రభుత్వం వారు త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని కావున రైతులు అందరు ఆర్‌బికేలో పేర్లను నమోదు చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న ధరను పొందలన్నారు. పిఎం కిసాన్,ఈకేవైసి చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే చేయించుకోవాలన్నారు.అదే విధంగా బ్యాంక్ అకౌంట్‌ను లింక్ చేసుకోవాలన్నారు. రైతులకు అవసరమైనవి అన్నీ ఆర్‌బికేలోనే అందుబాటులో ఉంచడడం జరుగుతుందన్నారు. ఫారంపాండ్స్ కావలసిన రైతులు తమ పేర్లను ఆర్‌బికేల్లో నమోదు చేసుకోవాలన్నారు. ఉద్యానశాఖ ద్వారా మినీ ట్రాక్టర్స్‌ను రూ.75 వేలు సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి రత్నకుమార్,ఏఈఓలు మురళీకృష్ణ, అలేఖ్య, వ్యవసాయ సలహ మండలి సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడిఏ రవి

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం, ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో నందమూరి నగర్‌లో 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరాన్ని ఈ నెల 9 నుంచి 15 వరకు ఏడు రోజుల పాటు ఓటు నమోదు కార్యక్రమం, పండ్ల మొక్కల పంపిణీ, నాటడం, స్వచ్ఛతా కార్యక్రమం, సర్వైకల్ క్యాన్సర్‌పై బ్లడ్ గ్రూపింగ్, రూడ్‌సెట్ వారిచే ఉపాధిపై అవగాహన మొదలైన అంశాలపై, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు. మొదటి రోజు శిభిరంలో ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు పాల్గొని, వారు మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు సామాజిక సైనికులని, ఈ కార్యక్రమంపై చాలా ప్రభావం చూపుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, బాలాజీనాయక్, సోమశేఖర్, శ్రీనివాసులు, సుధాకర్, స్కూల్ హెడ్‌మాస్టర్, ఎర్రప్ప, టీచర్లు లక్ష్మణ్, దేవరాజులు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిభిరం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు

సయ్యద్ గాజీ మసూద్ వలి ఉరుసుకు విరాళం

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల,
ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
మండల కేంద్రంలో వెలిసిన హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి ఉరుసు కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10వేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ బెస్త నారాయణస్వామి, బండి పరుశురామ్, కాయల సురేష్ యాదవ్, దాసరి వెంకటరమణ, రాజాబాబు, దండు సతీష్, రాయల్ ప్రసాద్, సీనానాయక్, జంగంశెట్టి నవీన్, దండు ప్రకాష్, రంగప్రకాష్, పవన్, మల్లికార్జున, ముని, బాబావలి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న దండు శ్రీనివాసులు

కూడేరు నూతన సిపిఐని కలిసిన డీజిహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్

కూడేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
స్థానిక మండల కేంద్రంలోని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ రాముడును కూడేరు ఎమ్మార్పిఎస్ నాయకులు లక్ష్మన్న, పరమేషు, కలగళ్ల ముత్యాలు, అలాగే డిజిహెచ్ఎస్ఎస్, వ్యవస్థాపకులు అధ్యక్షులు మీనుగ గోపాల్ తదితరులు కలిసి సిఐ శివరాముడును కలిసి శాలువాలు పూల హారాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీనుగ గోపాల్ మాట్లాడుతూ.. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి దళిత గిరిజనులకు వారికి ఎదురయ్యే సమస్యలను తీర్చుటలో వెనుక బడిన వర్గాలకు సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిహెచ్ఎస్ఎస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న ఉరవకొండ ఎంఆర్‌పిఎస్ నాయకులు కోనాపురం ఎర్రిస్వామి, ఆంజినేయులు, రామాంజినేయులు, శ్రీకాంత్, మంజునాథ్, సంగప్ప, కలగళ్ల మాజీ సర్పంచు ఎంగన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన సిపిఐని కలిసి పరిచయం చేసుకుంటున్న దళిత సంఘాల నాయకులు

అనంత ఎంపి అభ్యర్థిగా అవకాశం కల్పించండి

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న పోతుల నాగరాజు

అనంతపురం, ఫిబ్రవరి 09ప్రభాతవార్త బ్యూరో
అనంత పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పోతుల నాగరాజు కోరారు. శుక్ర వారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన దరఖాస్తు బయోడేటా ఫారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ 1994 నుంచి ప్రజా సమస్యలపైఅలుపెరగని పోరాటాలు చేస్తున్నానని,ప్రజా సమస్యల పరిష్కరం కోసం రాజీపడే ప్రసక్తేలేదని బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసే కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా తన చివరి శ్వాస వరకూ ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే అనంత పార్లమెంట్ అభ్యర్థి గాను, లేకుంటే రాప్తాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్‌ను కోరడం జరిగిందన్నారు.కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

బయోడేటాను అందజేస్తున్న పోతుల నాగరాజు.

ఘంటసాల అవార్డు వేడుకకు స్వాగతం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
నగరంలోని ప్రముఖ కళా సంస్థ పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఘంటసాల అవార్డు ప్రధానోత్సవ వేడుకలను స్థానిక అనంతపురం క్లబ్‌లో 11వ తేది అనంతరం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు సుగుమంచి సురేష్‌బాబు ప్రధాన కార్యదర్శి విఎంపి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పి.రమణ ప్రముఖ ఘంటసాల గాయకులు, కాకినాడ వారికి అవార్డును బహుకరించనున్నామని తెలిపారు. ఆర్‌డిటి విశాల ఫెర్రర ముఖ్య అతిథజగా హాజరఅవుతారని, ఈ కార్యక్రమానికి పద్మశ్రీ ఘంటశాల సంగీత కళాభారతి రవికాంత్, రమణ, క్లబ్ సెక్రెటరీ పి.కేశవరెడ్డి, ఉపాధ్యాయ నాయకులు, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొనబోతున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు అనంతపురం క్లబ్ సెక్రెటరీ పి.కేశవరెడ్డికి, పాలకవర్గమునకు వారు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలను తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

కదిరి టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
కదిరి మున్సిపల్ పరిధిలోని మొటుకుపల్లి సమీపంలోని ఆర్డిటి పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్విజ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆర్డిటి అసిస్టెంట్ మేనేజర్ మోకా హరి మోహన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యనభ్యసించలేని పేద విద్యార్థులను ఉన్నత విద్య సంస్థల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఆర్డిటి సంస్థ ఉద్దేశ్యం ఉన్నతమైందన్నారు. కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, ఆర్గనైజర్ మోహన్ మురళీ, కేశవమూర్తి, మోహన్‌రెడ్డి, పద్మావతిలు పాల్గొన్నారు.

బహుమతులను ప్రధానం చేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్

వ్యక్తిగత పరిశుభ్రత పాటించి కూడా నుళిపురుగులను నివారించవచ్చు హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర

కూడేరు,
ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూల్స్, కెజిబివి స్కూల్స్/హాస్టల్‌లో డాక్టర్ యం.లక్ష్మినారాయణ, వైద్యాధికారి ఆదేశాల మేరకు ఆల్‌బెండజోల్ మాత్రలు ఎంఎల్‌హెచ్ పిఎస్, ఎఎన్ఎంలు, ఆశాలు ద్వారా ఆల్‌బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. మండలంలో దాదాపు 7964 మంది ఉండగా 7852 మంది పిల్లలందరికీ ఆల్‌బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. దాదాపు 98.5 శాతం ఆల్‌బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ రోజు కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హ్యాండవాష్ గురించి డెమో చేసి చూపించడం జరిగింది. అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హెడ్మిసెస్ అధ్యక్షతన రామాంజినేయులు, స్కూల్ కమిటీ, ఎ.రవీంద్ర హెల్త్ సూపర్‌వైజర్, చంద్రకళ ఎఎన్ఎం శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్, ఆశాలు, అక్కలప్ప, పిఇటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలను వేస్తున్న దృశ్యం

రాహుల్‌గాంధీ ప్రధాని మోడికి క్షమాపణ చెప్పాలి

తాడిపత్రిఅర్బన్,
ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్ర మోడికి క్షమాపణ చెప్పాలని బిజెపి ఓబిసి మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒరిస్సాలో జరుగుతున్న భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్రమోడి వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్య లకు నిరసనగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పట్టణంలోని గాంధీసర్కిల్‌లో శుక్రవారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి వయసు పెరిగినా బుద్ధి పెరగలేదన్నారు. నరేంద్రమోడి ఒబిసి కులానికి కాదు అని చేసిన వ్యాఖ్యలు దేశంలో ఒబిసిల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. నరేంద్రమోడి పరిపాలన గురించి మాట్లాడలేక ఆయన వ్యక్తిగత జీవితంపై ప్రతిసారి అనుచిత వ్యాఖ్యలు చేయడం కారణంగానే 2019లో దేశ ప్రజలు మిమ్మల్ని భారత దేశం అంచులకు పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ముక్తభారత్ 2024లో సాకారం అవుతుందని 2024 ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ వెంటనే ప్రధాని నరేంద్రమోడికి దేశంలోని ఒబిసిలకు క్షమా పణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, ఒబిసి మోర్చా ఇన్‌చార్జ్ రామాంజినేయులు, ఒబి సి మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ రాయుడు, తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్‌రెడ్డి, వాణిజ్య సెల్ కన్వీనర్ శేషఫణి, చెన్నా రంగనాయకులు, రాజశేఖర్‌రెడ్డి, అనంత శివారెడ్డి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

అనుమతి లేకుండా ఇసుకను తోలుకోవచ్చా

- సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన జెడ్‌పిటిసి

యల్లనూరు,
ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
చిత్రావతి నదిలో అనుమతులు లేకుండా ఇసుకను తోలుకోవచ్చా అని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. శుక్రవారం ఎంపిపి గంగాదేవి అధ్యక్షతన ఎంపిడిఒ వీర్రాజు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ ఏవైనా వర్క్‌ల కోసం సర్పంచులు ఇసుక అడిగితే అనుమతి లెటర్ కావాలని అడుగుతారని అదే పక్కడ మండలం వారు చిత్రావతి నదిలో అక్రమంగా టిప్పర్లతో ఇసుక తరలిస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన వాటిని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి వెంకటరంగయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, సర్పంచులు రామాంజులరెడ్డి, అశోక్ కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఏపిఒ షబ్బీర్‌బాషా, పంచాయతీ కార్యదర్శులు గీత, ఉమాదేవి, కృష్ణవేణి, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న జెడ్‌పిటిసి

దేవుని భూమి ఆక్రమణకు గురికాకుండా చూడండి - సర్పంచు

యల్లనూరు,
జనవరి 26 ప్రభాతవార్త
మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని పంచాయతీ పరిధిలోని శ్రీఆంజనేయస్వామి గుడికి సంబంధించి భూమిని అక్రమంగా సాగుచేస్తున్నారని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ జయప్రసాద్‌కు సర్పంచు రామాంజులరెడ్డి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించి సర్వేనెంబర్ 200-1లో భూమిని గరుగుచింతలపల్లి గ్రామానికి చెందిన పక్కీరప్ప కుమారుడు కుళ్లాయప్ప ఆక్రమించుకున్నాడని అదే గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి, పుల్లయ్య తెలిపారు. కావునా దీనిపై విచారణ జరిపించి గుడికి చెందేలా తగు చర్యలు తీసుకోవాలని సర్పంచు కోరారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి

ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామి, రామ కృష్ణ శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీరాజరాజేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

బీసిలను సర్వనాశనం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

- దేనికైనా సిద్ధం మేము కూడా సంసిద్ధం - తెలుగుదేశం పార్టీ పుట్టిందే బీసిల కోసం
- ఒక్కసారి అవకాశం ఇస్తే ఈ రాష్ట్రాన్ని నాశనం చేశారు - మాజీ ఎంపిపి మాబు సాహెబ్

నల్లచెరువు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని స్థానిక గీతా మందిరం నందు జయహో బిసి కార్యక్రమాన్ని కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు నల్లచెరువు మండల బిసి కుటుంబ సభ్యుల కోసం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మండల టిడిపి కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం బిసి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాబు సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పుట్టిందే బీసిల కోసమేనని బీసిల అన్ని వర్గాల వారికి సమయం ఆసన్నమైందని, 20 సంవత్సరాలుగా కందికుంట వెంకటప్రసాద్ కుల, మత, బేధం లేకుండా కదిరి నియోజక వర్గానికి అండగా ఉంటూ ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసిలకు చేస్తున్న అరాచకాలను అరికట్టడానికి సమయం ఆసన్నమైందని, అరాచక ప్రభుత్వాన్ని కూలగొడదాం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడని, భావితరాల మన పిల్లలకు మంచి రోజులు వస్తాయని, కావున కార్యకర్తలు అందరూ గ్రామస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కందికుంట వెంకటప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. అదేవిధంగా కదిరి వాల్మీకి స్కూల్ అధినేత పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మభ్యపెడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఆసరా ప్రోగ్రామం అంటూ మభ్య పెడుతున్న ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన ఒక అన్నా క్యాంటీన్‌కు ఢీటు రాదని కాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ ద్వారాపేదల కడుపు నింపిన అన్నా క్యాంటీన్, ఏ రాష్ట్రంలో ఎక్కడా లేని మంచి పథకం ద్వారా పేద ప్రజలు కడుపులు నింపుకుంటున్నారని, ఆ ఒక్క పథకం చాలని ప్రజల గుండెల్లో స్థిర స్థాయి నిలిచిపోతుందని,ప్రతి ఇంటికి జగన్‌మోహన్‌రెడ్డి బాకీ ఉన్నాడని, స్టిక్కర్లను చూసి మోసపోకండి కరెంటు బిల్లులు ప్రజలపై వేసు్తన్నారని, ఇంటర్ విద్యార్థులకు ఆనాటి ప్రభుత్వంలో నారా చంద్ర బాబునాయుడు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం పథకం ఎత్తివేశారని, ఈ రోజు వస్తువులు ఉండి స్కూల్ నుండి ఇంటికి వెళ్ళాల్సి వస్తుందని, మరెన్నో పేద ప్రజలకు కడుపు కొడుతున్నారని, ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం దగ్గరపడిందని, రాబోయే ఎన్నికలల్లో తెలుగుదేశంకి కృషి చేసి కదిరి తెలుగుదేశం పార్టీకి వెన్నుముక లాంటి కందికుంట వెంకటప్రసాద్‌ను గెలుపించుకుని బీసిలకు న్యాయం జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తలమర్లవాండ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, పర్వీన్‌బాను, బండారు మనోహర్‌నాయుడు, సోంపాలెం నాగభూషణ, మాజీమండల కన్వీనర్ దాదెంశివారెడ్డి, బషీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్‌నాయుడు, మాజీ డూరెక్టర్ అశ్వర్థనాయుడు, ఎద్దుల అంజినప్ప, దేవలం వేణు, రమేష్‌నాయుడు, సతీష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపిపి మాబు సాహెబ్

మాట్లాడుతున్న వాల్మీకి విద్యా సంస్థల అధినేత పవన్‌కుమార్‌రెడ్డి

వైసిపి నాయకుల యోగక్షేమాలు తెలుసుకుంటున్న మక్బుల్

- జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడం మన భాధ్యత - ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలి
- ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నా కర్తవ్యం నేను నెరవేర్చుతా - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్

తనకల్లు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ నందు పొలం సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్ నందు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాకు సహకరించాలని, కదిరి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేయాలని ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి మరల జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని, మక్బుల్ అసెంబ్లీకి పంపించాలని వారు కోరారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలం సిద్దారెడ్డి, మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, గౌస్ పీర్ సుధాకర, పూల శ్రీన, నక్కల శివకుమార్, జే శ్రీనివాసులు, గౌస్ పీర్, శ్రీరాములు, అయూబ్, శంకర్‌రెడ్డి, కొండకమర్ల ముస్తఫా, సిఆర్‌పల్లి మాజీ సర్పంచ్ చాంద్ భాషా, బాలస ముద్రం మాజీ సర్పంచ్ శంకర, కుళ్ళాయప్ప, లక్ష్మీపతి, బిఎస్ తబ్రేజ్, తబ్రేజ్, పవన్‌కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల యోగక్షేమాలు తెలుసుకుంటున్న మక్బుల్ అహ్మద్

అయోధ్య శ్రీరాముల కళ్యాణోత్సవంపై రథయాత్ర

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : ఈ నెల 21న కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శ్రీ అయోధ్య రాముల కళ్యాణోత్సవం శుభకార్యక్రమానికి తరలిరావాలని కదిరి సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించే 11 మండలాల్లో రథయాత్ర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని ఎంబీక్రాస్, వేమారెడ్డిపల్లి, ఆకుతోటపల్లి నుండి ఓడీచెరువు మీదుగా మామిళ్లకుంట్లపల్లి, కుసుమవారిపల్లిలో రాత్రి ఈశ్వరీమాత ఆలయం వద్ద భజన కార్యక్రమం చేపట్టారు. 11వ తేదీ ఉదయం దిగువపల్లి నుండి గాజుకుంటపల్ల, వణుకువారిపల్లి, మిట్టపల్లి గ్రామాల మీదుగా శ్రీరాముల రథయాత్ర కొనసాగించి నల్లమాడ మండలంలోకి ప్రవేశిస్తుందన్నారు. అనంతరం 21వ తేదీన అయోధ్య సీతారాముల కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు బోధిస్తారన్నారు. కావున భక్తులు స్వామి వారి కళ్యాణోత్సవంకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ, సేవా భారతి సభ్యులు చంద్రశేఖర్; నాగేశ్వరయ్య, పుల్లప్ప, సుబ్బరాజు, మిట్టపల్లి నరసింహారెడ్డి, పూజారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఓ,బీ,ఆర్ బస్సును అడ్డుకున్న నూతనకాల్వ గ్రామ ప్రజలు

తలుపుల,ఫిబ్రవరి09,ప్రభాతవార్తః
ఓ,బీ,ఆర్ బస్సు మా గ్రామానికి వచ్చి వెళ్ళే విదంగా నడపాలని నూతన కాల్వ గ్రామ ప్రజలు శుక్రవారం బస్సును అడ్డుకొన్నారు.మెయిన్ రోడ్డు నుంచి ప్రయాణీకులు లగేజీలతో లోపలికి వెళ్ళాలంటే నానా అవస్థలు పడుతున్నామన్నారు.నూతనకాల్వకు ప్రక్కన ఇంకా రెండు మూడు పల్లెలు కూడా ఉన్నాయన్నారు.నూతనకాల్వ మండలం లో పెద్ద గ్రామం.ఇక్కడ నుంచి ప్రతి నిత్యం చాలా మంది ప్రయాణీకులు కదిరి,తలుపులకు తమ తమ పనుల మీద వెళ్తుంటారు.మా గ్రామాని బస్సు వచ్చి వెళ్తే చాలా వరకు తమకు ఆటో చార్జీలు తగ్గుతాయన్నారు.పలుమార్లు నూతన కాల్వ పంచాయితీ సర్పంచ్ ద్వారా ఫోన్‌లు చేసినా ఫలితం లేకపోడంతో బస్సును అడ్డగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ఓ,బీ,ఆర్ బస్సు అనవసరంగా సాయంత్రం తలుపులకు వచ్చి వెళ్తుంది,కనీసం ఇద్దరంటే ఇద్దరు కూడా ప్రయాణీకులు ఉండరు.ఆ సింగల్‌ను తీసేసి మా ఊరికి వచ్చి వెళ్ళే విదంగా చూడాలని తెలపారు.అధికారులు ఇప్పటికైనా స్పందించాలన్నారు.

బస్సును అడ్డుకున్న నూతనకాల్వ గ్రామ ప్రజలు

విద్యుత్ సమస్యపై రైతుల ధర్నా

అమడగూరు,
ఫిబ్రవరి 9 ప్ర

బిసిలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ

- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి

మాట్లాడుతున్న బికె.పార్థసారథి

అభివాదం చేస్తున్న నాయకులు

పెనుకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బిసిలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయ ప్రాంగణంలో జయహో బిసి కార్యాలయం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుంటి మద్ది రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు అన్ని విధాల పెద్ద పీట చేసిందన్నారు. దేశంలో బిసిలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ మొదటి సారి అధికా రంలోకి వచ్చినప్పుడు నందమూరి తారక రామారావు మంత్రి వర్గంలో ఎక్కువ మంది బిసిలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం బిసి ఓటర్లతో గద్దెనెక్కి బిసిలకు మొండి చేయి చూపిందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి బిసిల సత్తా ఏంటో ఓట్ల రూపంలో చూపి వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో బిసిల ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బిసిల అభ్యున్నతికి కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసిం హారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు,జిల్లా ప్రధాన కార్య దర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర సాధికార కన్వీనర్లు గంగలకుంట రమణ, పాండురంగప్ప, నగరగోపాల్, హుజూర్, ఈశ్వర్, కన్వీనర్లు, రవిశం కర్, సిద్దలింగప్ప, సిద్దయ్య, నరహరి, లక్ష్మరెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షులు లోకేష్, లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్, జిల్లా యాదవ సాధికారిక అధ్యక్షులు కేశవయ్య, నియోజ కవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అశ్వ ర్థప్ప, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు సర్పంచు శ్రీనివాసులు, జిల్లా కురుబ సాధికారిక అధ్యక్షులు గోవిందప్ప, కౌన్సిలర్లు గీతా హను మంతు, లక్ష్మినారాయణరెడ్డి, రామకృష్ణ, అనసూయమ్మ, సోతిరె డ్డి, అశ్వర్థ నారాయణ, రియాజ్, కటిక కన్నా మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పి టిసిలు, మ ఆజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు గ్రామ పంచాయితీ అధ్య క్షులు, మహిళలు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు రక్షణ కవచంగా ఎస్టీ కమిషన్

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ - నాగలగుడ్డం తాండాలో పర్యటన

మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్

ప్రలువురిని సన్మానించిన వారితో వడిత్యా శంకర్‌నాయక్

శింగనమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గిరిజనులకు ఎస్టీ కమిషన్ రక్షణ కవచంగా ఉంటుందని రాష్ట్ర ఎస్టీ కమి షన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. శుక్ర వారం ఆయన మండల పరిధిలోని నాగలగుడ్డం తాండాలో పర్య టించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై అది కారులు, ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహ న్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లు అందుతున్నాయా అందరినీ అడిగి తెలుసకున్నారు ఈ సందర్భంగా వారు అన్ని అందుతు న్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్య లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కువగా రెవె న్యూ సమస్యలు వారి దృష్టికి రావడంతో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు కమిషన్ తగు చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. గ్రామంలో రెండువేల మంది జీవిస్తున్నా రని, ఏదైనా అ నారోగ్యం సంభవించి, వయస్సు రీత్యా ఎవరైనా చనిపో యినా దహన సంస్కారాలు చేసుకునేందుకు స్మశాన వాటిక లేకపోవడంతో వారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే తహశ్శీల్దారుతో మాట్లాడి గ్రామం లోని ఒక ఎకరా 7 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తూ పొజిషన్ సర్టిఫికెట్ అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులను అందేశించారు. స్మశాన స్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశి వారెడ్డి, ఎంపి తలారి రంగయ్యల కృషి ఎంతగానో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఎస్టీ కమిషన్ గిరిజనులకు ఎలాంటి సమస్య ఉన్నా ప్రత్యక్షంగా వెళ్లి కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని అధికారుల ద్వారా పరిష్కరి ంచేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా నాగలగుడ్డం తాం డాకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ లో ఏపి రాష్ట్ర నాటక అకా డమి చైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, శింగనమల మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గీతా బాయి, డిటి డబ్ల్యూఓ రామాంజినేయులు, తహశీల్దారు సోబన్ బాబు, ఎంపిడిఓ రమ ణ, సర్పంచు వెంకట రాముడు, ఎంపిటిసి, గ్రామస్తులు శ్రీనివాసులు నాయ క్, రవికుమార్‌నాయక్, మల్లికార్జుననాయక్, భాస్కర్ నాయక్, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువ కింద ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో పాల సేకరణ చేయాలి

రాచానపల్లి గ్రామంలోని జగనన్న పాలవెల్లువ,మహిళా డైరీ సహకార సంఘంను పరిశీలించిన కలెక్టర్ ఎం.గౌతమి

జగనన్న పాలవెల్లువ కేంద్రం వద్ద అధి కారులతో చర్చిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి.

జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద ప్రతిష్టాత్మకంగా గ్రా మాల్లో పాల సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబ ంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం అనంత రూరల్ మం డలం రాచానపల్లి గ్రామంలోని జగనన్న పాలవెల్లువ,మహిళా డైరీ సహకార సంఘంను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో జెసి కేతన్‌గార్గ్,జెడ్పి సిఈఓ వైఖోమ్ నిదియా దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13, 14వ తేదిల్లో జగనన్న పాలవెల్లువ కింద గ్రామాల్లో పాల సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. కావున అన్ని ఖాళల అధికారులు సమన్వయం చేసుకుని 13 వతేదిలోపు కేటాయించిన పనులను పూర్తి చేసి పాల సేకరణకు ఎలాంటీ ఇబ్బందులు లేకుండా ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎంపిడిఓ, వెటర్నరీ డాక్టర్ ,రూట్ ఇన్‌చార్జ్, పశు సంవర్ధకశాఖ సిబ్బంది,వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల ఉత్ప త్తిదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఆమూ ల్‌కు పాలు పోయడం ద్వారా లీటర్‌కు రూ.5 అదనంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. బిఎం సియుకి విద్యుత్ సరఫరా మూడు రోజుల్లోపు అందించాలన్నారు.పాల రవాణా కు అవస రమైన ప్రణాళిక సిద్ధం చేసుకో వాలన్నారు.ఎలాంటీ లోటుపాట్లు లేకుండా పాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ అంజినే యులు యాదవ్,ఎంపిటిసి గౌస్,పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, వివిధ శాఖలఅధికారులు, వైకాపానాయకులు పి.రామ్మోహన్, యు.బాలకృష్ణ, ఆర్.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

హాజరు కనికట్టు...అర్థం కనిపెట్టు..!

ః రాయలచెరువు పీహెచ్‌సీలో ఓ ఉద్యోగి నిర్వాకం..! - గైర్హాజరవుతూ సిబ్బందిని వేదిస్తున్న ఉద్యోగి..!

జనవరి నెలలో 12 రోజులే హాజరు

శుక్రవారం వచ్చి పూర్తిచేసిన హాజరు..

ఫిబ్రవరిలో 8వ తేదీ వరకు లేని హాజరు.

శుక్రవారం వచ్చి పూర్తి చేసిన హాజరు.

యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి9,ప్రభాతవార్తః వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ విధులకు దుమ్మా కొట్టడమే గాకుండా వేతనాల విషయంలో సహచర ఉద్యోగులను వేదిస్తున్న ఓ ఉద్యోగి నిర్వాకం రాయలచెరువు పీహెచ్‌సీలో చోటు చేసుకుంది. సిబ్బంది వేతనాల వివరాలు, టీడీఎస్, చైల్డ్ కేర్ సెలవులు, ఇతర నిధులకు సంబంధించిన వివరాల నమోదు విషయంలో క్రమశిక్షణతో మెలగాల్సిన సదరు ఉద్యోగి తన విధులకు తరచూ గైర్హాజరవుతుండటం వైద్య, ఆరోగ్య సిబ్బందిని వేదిస్తోంది. సిబ్బంది గాని, వైద్యులు, వైద్యాధికారులు గాని ఫోన్ చేసినా ఎల్‌డీసీ స్పందించకపోవడం గమనార్హం. యూనియన్ పేరు చెప్పి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తుంటాడని కొందరు సిబ్బంది ఆరోపిస్తున్నారు. తన ఇష్టం వచ్చినప్పుడు వచ్చి ఒకేసారి 10 నుంచి 15 రోజుల హాజరు వేసుకుంటున్నా ప్రశ్నించేనాథుడే కరవయ్యారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే 10 గంటల నుంచి 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన ఎల్‌డీసీ సిబ్బందికి చెందిన సర్వీసు రిజిష్టరులన్నీ జిల్లా కేంద్రానికి తీసుకొనిపోయి తన వద్దే ఉంచుకున్నాడని, ఏవైనా వివరాలు నమోదు చేసుకోవాలంటే అతను ఉలకడు, పలకడని సిబ్బంది వాపోతున్నారు. ఆయన హాజరులోని కనికట్టుకు అర్థమేమిటో ఉన్నతాధికారులే కనిపెట్టాలని సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఈ ఉద్యోగి వాలకం చూసిన సిబ్బంది ఆయనెందుకు ప్రత్యేకం..మేమెందుకు సతమతం అంటూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలకు గానూ 26 రోజుల పాటు ఎల్‌డీసీ గైర్హాజరవడం విశేషం.

టెట్, డిఎస్సీ నోటిఫికేషన్లు విడుదల చేసి ముఖ్యమంత్రి ఎనిమిదవ వింత చూపిన జగన్

ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గత ఐదు సంవత్సరములుగా ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయకుండా కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉన్నట్టుండి టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ల షెడ్యూల్ విడుదల చేయడం అదికూడా గత ఎన్నికల సమయంలో ఇరవై రెం డు వేల పోస్టులతో డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చెప్పి కేవలం నామ మా త్రం ఆరు వేల వంద పోస్టులు విడుదల చేసి చదువుకోవడానికి సమయం లేకుండా ఒకేసారి టెట్, డిఎస్సీ విడుదల చేసి రాష్ట్రంలోని లక్షల మంది నిరు ద్యోగ ఉపాధ్యాయులకు ప్రపంచంలోని ఎనిమిదవ వింత ముఖ్యమంత్రి వై ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చూపించారని యూత్ ఎడ్యూకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్‌వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు, హిందూ సేవా సదన్ వవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలి పారు. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ .. ఇరవై రోజుల్లో టెట్, ముప్పై రోజుల్లో డిఎస్సీ పరీక్ష అం టే చాలా దారుణం. ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని యువ త బాధ, శాపనార్థాలు తగులుతాయని, ఇప్పటికైనా సరే డిఎస్సీ పోస్టులను పెంచి టెట్, డిఎస్సీ పరీక్షల గడువు పెంచి రీనోటిఫికేషన్ ఇవ్వాలని లేకుంటే రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి పార్టీకి డిపాజిట్లు కూడా ఉండవని తెలిపారు.

12వ పిఆర్సికోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహులు

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురంజిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రా యల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహజంచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు విచ్చేసి ప్రసంగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జులై 2023 నుంచి వర్తిం చేవిధంగా 12వ పిఆర్‌సి అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడు తామని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం 12వ వేతన సవరణ సంఘం కమిషన్‌ను ఏర్పాటు చేసి ఆరు నెలలైనా కమిషన్ ఇంత వరకు బాధ్యతలు చేపట్టలేద న్నారు. వెంటనే సీఎం 30 శాతం ఫిటమెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్, అధ్యక్షుడు రాయ ల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్య క్షులు బొమ్మయ్య, భాస్కర్ సతీ ష్,జిల్లా కార్యదర్శి బి.చెన్నకే శ వులు, రాష్ట్ర కౌన్సిలర్ బి.హను మప్ప, వెంకట రమణ, టి.కృ ష్ణ, తిప్పేస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప, జిఓ కమిటీ క న్వీనర్ బాలా రామ్మోహన్, నా యకులు, సంగప్ప, సర్దార్‌వలి, లక్ష్మినారాయణ, వీరితోపాటు జిల్లా సబ్ కమి టీ సభ్యులు, రాష్ట్రకౌన్సిలర్లు, ప్రత్యేక ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.

ముర‌డి గ్రామంలో ఇంటింటికి మెట్టు కార్యక్రమం

ఇంటి ఇంటికి మెట్టు కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖసీంపీర

ఇంటి ఇంటికి మెట్టు కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథరెడ్డి

డి.హీరేహాళ్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముర‌డి నరగామంలో సర్పంచ్ గంగన్న, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, ఆంజినేయస్వామి ఆలయ కమటి ధర్మకర్త పద్మనాభరెడ్డిల ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి మెట్టు కార్యక్రమం మెట్టు విశ్వనాథ్‌రెడ్డి నిర్వహించారు. శుక్రవారం ఆయనవైకాపా శ్రేణుల తో కలిసి గ్రామంలలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఇంటింటికివెళ్లి జగనన్న అందిస్తు న్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. మన అధినాయకుడు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98శాతం మేర నేరవేర్చిన ఘనత మనముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహ న్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. నితనయం ప్రజలకోసం కష్టపడేనాయకుడు మన ముఖ్యమం త్రి అని అలాంటినాయకున్ని మళ్లీమనం ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే మనమందరం సంతోషం గా ఉంటుందని ఆయన అన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద వానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ది పొందడం జరిగిందని కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్ఆర్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, మల్లికార్జున, శ్రీనివా సులురెడ్డి, పరమేశ్వర్,రుద్రేష్,ఎంపిటిసి శివలిం గప్ప, కోఆప్షన్ సభ్యులు హబీబుల్లా, మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా స్టిరింగ్ కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, మైనార్టీ నాయ కుడు రహంతుల్లా, విద్యా కమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, బీసీసెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, జిల్లా వైకాపామైనార్టీకార్యదర్శి ఖాసీంపీర, ఆంజి రెడ్డి, భీమరెడ్డి, జయరామ్‌రెడ్డి, రవి, శివరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కల్యం లోకేష్,నారప్ప,గంగిరెడ్డి,పాలాక్షిరెడ్డి, ఎర్రిస్వామి రెడ్డి, నడపన్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న విగ్రహానికి బాలకృష్ణ నివాళి

వడ్డే ఓబన్న విగ్రహం వద్ద బాలకృష్ణ, తదితరులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని శ్రీకంఠాపురం కూడలి వద్ద ఇటీ వల నూతనంగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహానికి శుక్రవారం ఎమ్మెల్యే నందమూ రి బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ స్వాతం త్ర్య సమరయోధుడు, ధీరుడు ఒడ్డే ఓబన్న విగ్రహం పట్టణంలో ఏర్పాటు చేయడం సంతోషించతగ్గ విషయమని, సమర యోధుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొల్లకుంట అంజనప్ప గజమాలతో సత్కరించారు.

బూత్ ఇన్‌చార్జ్‌లకు బహుమతులు

ఇన్‌చార్జ్‌లను అభినందిస్తున్న బాలకృష్ణ

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్ యక్రమం హిందూపురం ని యోజకవర్గంలోని క్లస్టర్ ఇన్ చార్జ్ చంద్రమోహన్ ఆధ్వర్య ంలో మూడవ క్లస్టర్‌లో 90 శా తం పూర్తి చేసిన సందర్భంగా బూతు లెవల్ ఇన్‌చార్జ్‌లకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బాలకృష్ణ బూతు ఇన్‌చార్జ్‌లను అభినందించారు. ఈ కార్యక్ర మంలో రామిరెడ్డి, సురేష్, అనిల్, రవీంద్రనాయుడు, రవిచంద్ర, రవిప్రసాద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుతోనే సాధ్యం..బండారు శ్రావణీశ్రీ

బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కా ర్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రం ఐదు సంవత్సరాల్లో అప్పుల ఊబిలో కూరక పోయింది.రాస్థంలో ఎక్కడా అభివృద్ధిజరగలేదు చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యం మని శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జి బండారుశ్రావణీశ్రీ అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని శిద్దరాంపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భ ంగ నియోజకవర్గంలో 6 మండలాల నుండి టిడిపి నాయకులు ,కార్యకర్తలు,అ భిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు,పసుపుల గోడౌవున్ నుండి శిద్దరాం పు రం గ్రామంలోకి ర్యాలీగా వెళ్ళారు.గ్రామ ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లడుతు వైకాపా పాలనతో ప్రజలు విసిగిపోయా రు, ఎక్కడచూసిన దౌర్జన్యలు,భూదందాలు,యువతకు ఉద్యోగాలులేవు, రాష్ట్ర నికి రాజదానిలేదు సంక్షేమపాలన కుంటుపడిందన్నారు. త్వారలో జరుగు తున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వన్ని ఇంటికి సాగనంపి రాష్ట్రాన్ని అభి వృద్ధిచేసే చంద్రబాబు నాయు డును ముఖ్యమంత్రిగా చేసుకుం టే బడుగు బలహీన వర్గాలవారు కి ఎంతో మేలు జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడి పి నాయకులు పసుపుల హను మంతురెడ్డి,నారాయణరెడ్డి, శ్రీ రామి రెడ్డి,దండువారిపల్లి ఆదినారాయణ,జొన్న రామయ్య, రాము ,రమేష్, పొదరాళ్ళ రవీంద్ర, ఓబులపతి ,రెడ్డిపల్లి నగేష్‌తోపాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

చాపకింద నీరులా ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరిస్తున్న బిజెపి

- భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పల్లెకు పోదాం కార్యక్రమం

పల్లెకు పోదాం బిజెపి కార్యక్రమంలో కూడేరులో ప్రచారం చేస్తున్న దృశ్యం

కూడేరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గం స్థానిక కూడేరు మండల కేంద్రంలో కూడేరు, మండల పరిధిలోని ముద్దలాపురం, జల్లిపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అ మలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి అమలు చేస్తున్న ని ధు లు, రైతులకు మేలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు వారు తెలియ జేశారు. భారతదేశంలో మరొకసారి గెలిపించాలని, ఒక్క అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరు కుంటూ అదే నినాదంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల ముందుకు పల్లెకు పోదాం అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కిరణ్‌కుమార్‌గౌడ్, ఉరవకొండ ఇన్‌చార్జ్ కొనకుండా రాజేష్ విలేకరు లకు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజల నుంచి ప్రతి పల్లెబాట కార్యక్రమంలో, ప్రజలు భారత ప్రధానమంత్రికి నరేంద్రమోదీకి విశేష స్పం దన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. రాబోయే భారతీయ జనతాపార్టీకి మద్దతు తెలియజే స్తున్నట్లు బిజెపి వెంట కలిసి నడు స్తామని, నరేంద్ర మోదీపై ఉన్న గౌరవాన్ని వ్యక్తపరిచారు. రాబో యే భారతీయ జనతా పార్టీకి మ ద్దతు తెలియజేస్తున్నట్లు బిజెపి వెంట కలిసి నడుస్తామని, నరేం ద్రమోదీపై ఉన్న గౌరవాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో బిజె పి కిసాన్ మోర్చా మోర్చా మం డల అధ్యక్షులు మలోబులు, ఎస్‌టి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్‌నా యక్, ఎస్సీ మోర్చ కార్యదర్శి రాము, ఓబుళేసు, కూడేరు మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ స్వామి, మురళీ, రామాంజినేయులు తదితర వివిధ గ్రామాల బాజాపా కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

డాక్టర్ వైఎస్ఆర్ పశుభీమాని సద్వినియోగం చేసుకోండి

- పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డా.జి.పద్మనాభం

శింగనమల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్ఆర్ పశుభీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాల కులు డా.జి.పద్మనాభం తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకట న విడు దల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పశువులు చనిపోయి నష్టపోకుండా పశ భీమా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగా రైతులు తమ పశువులకు భీమా నిమిత్తం కేవలం 20 శాతం ప్రీమియం చెల్లించి తమ పశువులకు భీమా చేయించుకునే అవకాశం ఉంది. మిగతా 80 శాతం రైతు చెల్లించాల్సిన ప్రీమియం భారాన్ని ప్రభుత్వం భరిస్తుంది. 30వేలు గల పశువుకు 3 సంవత్సరాలకుగాను కేవలం 384 రూపాయలు, జిఎస్‌టిలు కలిపి మొత్తం 397.59 రూపాయలు చెల్లించి భీమా పొందే అవకాశం దారి ద్ర్య రేఖకు దిగువన ఉన్న అన్ని వర్గాల రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ఈ పథకంలో రైతులు తమ పశువులు విలువను బట్టి 1.20 లక్షల పశువులకు సైతం భీమా చేయించే అవకాశం కల్పించిందన్నారు. ఒక్కొ పాడి రైతు గరిష్టంగా ఐదు పశువులకు పశువుల భీమా చేయించు కోవచ్చని తెలిపారు. బీమా చెల్లింపులో గరిష్టంగా 1